విశ్వకర్మ సృజనాత్మకతకు ప్రతీక

కలెక్టర్ సాయికాంత్ వర్మ

కొల్లిపరలో విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ సాయికాంత్ వర్మ, అధికారులు తదితరులు

కొల్లిపర: దేవతల శిల్పి, దివ్య వాస్తుశిల్పి, నిర్మాణకర్తగా ప్రసిద్ధి చెందిన విశ్వకర్మ సృజనాత్మకతకు ప్రతీక అని జిల్లా కలెక్టర్ సీఎం సాయికాంత్ వర్మ అన్నారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా గురువారం కొల్లిపరలో విశ్వకర్మ చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేవతలకు నగరాలు, రాజభవనాలు, ఆయుధాలు, రథాలు, అనేక దివ్య నిర్మాణాలను రూపొందించిన మహాశిల్పిగా పురాణాలు ఆయనను వర్ణిస్తాయన్నారు. అద్భుతమైన వాస్తు, శిల్పకళ, యంత్ర నిర్మాణ జ్ఞానానికి ప్రతీకగా నిలిచారని అన్నారు. నిర్మాణ రంగంలో నైపుణ్యం, సృజనాత్మకత, శ్రమకు ప్రతీకగా నిలిచారని తెలిపారు. విశ్వకర్మను కేవలం భవనాల నిర్మాణకర్తగానే కాకుండా దివ్య ఆయుధాల తయారీదారుగా కూడా చెప్పుకోవడం జరుగుతుందని వివరించారు. తొలుత ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, ఆర్డీఓ కె.శ్రీరమణి, జెడ్పీ సీఈఓ వి.జ్యోతి బసు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ కె.కళ్యాణ చక్రవర్తి, జిల్లా రిజిస్ట్రార్ శైలజ, జిల్లా వ్యవసాయ అధికారి ఎం.పద్మావతి, తెనాలి మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడు, పర్యాటక అధికారి రమ్య, కొల్లిపర తహసీల్దారు సిద్ధార్థ, ఎంపీడీఓ విజయలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యమే ధ్యేయం

కొల్లిపర: ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని దానిలో భాగంలోని క్రిటికల్ కేర్, సమీకృత ప్రయోగశాలలు వంటి సదుపాయాలతో అత్యాధునిక వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని కలెక్టర్ సీఎం సాయికాంత్ వర్మ అన్నారు. గురువారం కొల్లిపర మండల కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వైద్య సేవలు వైద్యులు, సిబ్బంది అందించడంతో పాటు ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ ఆరోగ్య సేవలపై ప్రజలకు నిత్యం అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. కార్యక్రంలో జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి బి.వి రంగారావు, తెనాలి ఆర్డీఓ కె.శ్రీరమణి, ఎన్.టి.ఆర్ వైద్య సేవ జిల్లా సమన్వయ అధికారి విజయ ప్రకాశ్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఉచిత వైద్యశిబిరం

తెనాలి అర్బన్: ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీ వేంకటేశ్వర యోగ సేవా కేంద్రం ఆధ్వర్యంలో ముద్దాభక్తుని నాగ కౌసిక్ సహకారంతో నాజర్‌పేటలోని మన ఇల్లు వృద్ధాశ్రమంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యులు డాక్టర్ సాగర్ వృద్ధులకు వైద్య పరీక్షలు చేశారు. బీజేపీ సీనియర్ నాయకులు అడపా సంపత్‌రాయుడు, జనసేన వీరమహిళ కమ్మెల రజిని, ఎస్వీ యోగ కన్వీనర్ ముద్దాభక్తుని రమణయ్య, పలువురు యోగసాధకులు పాల్గొన్నారు.

ధనుంజయరావు మృతి తీరని లోటు

తెనాలి టౌన్: పట్టణ బాలాజీరావుపేటకు చెందిన నాయీబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు దాలిపర్తి ధనుంజయరావు మృతి సంఘానికి తీరని లోటని నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చందర్లపాటి సూర్య వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం ఆయన భౌతికకాయాన్ని సందర్శించి సంఘ సభ్యులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. నివాళులర్పించిన వారిలో గండికోట రాజ రమేష్, కొడాలి సుబ్రహ్మణ్యం, మనోహర రావు, పలువురు సంఘ సభ్యులున్నారు.

పిల్లలకు రోజూ వైవిధ్య ఆహారం ఇవ్వాలి

తెనాలి టౌన్: చిన్నారులకు ప్రతి రోజు వైవిధ్య భరితమైన ఆహారం ఇవ్వడం వలన పోషకాలు సమృద్ధిగా లభిస్తాయని ఐసీడీఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ కె. యామిని సూచించారు. రూరల్ మండలం కొలెవరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషణ్ మా కార్యక్రమాన్ని నిర్వహించారు. సెక్టార్ సూపర్‌వైజర్ కె. యామిని మాట్లాడారు. చిన్నారులకు ప్రతిరోజూ వైవిధ్యభరితమైన ఆహారం అందించడం వలన శరీరానికి శక్తి లభించడమే కాకుండా వ్యాధుల నుంచి రక్షణ కలుగుతుందని చెప్పారు. రోగనిరోధక శక్తి పెరగడం, ఎత్తు, బరువు పెరగడంతోపాటు మెదడు అభివృద్ధి చెందుతుందని తెలిపారు. చురుకుదనంతో పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త ఎం. మణి, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

వస్త్రాలు పంపిణీ

తెనాలి టౌన్: రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని రూరల్ మండలం కొలకలూరు గ్రామంలోని నిరుపేదలకు మా– ఏపీ ఆధ్వర్యంలో నూతన వస్త్రాలు, ఆహార పొట్లాల పంపిణీ నిర్వహించారు. మా – ఏపీ వ్యవస్థాపకులు, సినీ దర్శకుడు దిలీప్ రాజా వీటిని అందజేశారు. నటీనటులు రమ్య రాథోడ్, సైదులు యాదవ్, సముద్రాల శ్రీధర్ శర్మ, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్ల సంక్షేమ సమాఖ్య సమావేశం

తెనాలి రూరల్: ఏపీ ఇండిపెండెంట్ పాస్టర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ సెప్టెంబర్ నెల సమావేశం పట్టణంలోని కొలెవరం వార్ఫ్ కట్ట మీద గల క్రైస్ట్ గ్రేస్ టెంపుల్‌లో గురువారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య ప్రసంగికులుగా ఐఎన్ఏ డయాసిస్ బిషప్ డాక్టర్ జనుమాల ప్రభుదాస్ హాజరై వాక్య పరిచర్య చేశారు. సేవకుల ఐక్యత, ఆత్మీయత, సంఘాల బలోపేతం వంటి విషయాలపై ఆధ్యాత్మిక సందేశాన్ని అందజేశారు. రావూరి పాల్‌రాజ్ అధ్యక్షత వహించగా, ఫెడరేషన్ పట్టణ అధ్యక్షులు పాస్టర్ రావూరి విక్టర్ పాల్, పెట్లేటి డేవిడ్ పాల్, సిహెచ్. ఎబినైజర్, పి. జానేష్, ఎన్. ధనరాజ్, ఫెడరేషన్ కోశాధికారి అడుసుమల్లి ఇశ్రాయేల్, జి. డానియేల్, డి. పీటర్ పాల్గొన్నారు.

నేడు వెదురు దినోత్సవం

తెనాలి అర్బన్: ఆంధ్రప్రదేశ్ మేదరి సంఘం ఆధ్వర్యంలో మార్కెట్‌లోని గెయిటీ థియేటర్ వద్ద శుక్రవారం వెదురు దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జోరిగె నాగమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథులుగా ఆదివాసీ ఎరుకుల సేవా సంఘ రాష్ట్ర నాయకులు దేవరకొండ శంకరరావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గరిక శ్రీనివాసరావు, కార్యదర్శి దేవరకొండ గజేంద్ర రావులు పాల్గొంటారని చెప్పారు.

యువతి అదృశ్యంపై కేసు

తెనాలి రూరల్: యువతి అదృశ్యమైన ఘటనపై కేసు నమోదైంది. బాపట్ల జిల్లా అమ్ముతలూరుకు చెందిన 20 ఏళ్ల యువతి తెనాలిలోని ఓ వస్త్ర దుకాణంలో పని చేస్తోంది. బుధవారం వచ్చిన ఆమె ఇంటిని తిరిగి వెళ్లలేదు. కుటుంబసభ్యుల ఫిర్యాదుతో వన్ టౌన్ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు.

యథేచ్ఛగా రికార్డింగ్ డాన్సులు

ప్రత్యేక వాహనంపై యువతుల రికార్డింగ్ డాన్సు

రికార్డింగ్ డాన్సు చేస్తున్న వాహనం వద్దే విధుల్లో ఉన్న రూరల్ సీఐ నాయబ్ రసూల్

తెనాలి రూరల్: వినాయక చవితి వేడుకల్లో డీజేలు పెట్టకూడదు.. పెట్టినా పరిమితిలోనే సౌండ్ ఉండాలి.. రికార్డింగ్ డాన్సులు, ఇతర అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే చర్యలు తప్పవు అంటూ పోలీసు అధికారులు 'పల్లెనిద్ర' కార్యక్రమాలు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో సమావేశాల్లో పదే పదే హెచ్చరికలు జారీ చేశారు. అయితే అవి కేవలం నీటి మూటలుగానే తేలిపోయాయి. వినాయక చవితి వేడుకల్లో భాగంగా తెనాలి నియోజకవర్గంలో రికార్డింగ్ డాన్సులు యథేచ్ఛగా నిర్వహిస్తున్నారు. డీజేలు, యువతులతో నృత్యాలు ఆగడం లేదు. సాక్షాత్తూ పోలీసు అధికారులే దగ్గరుండి మరీ డాన్సులను పర్యవేక్షిస్తుండడం గమనార్హం. మండలంలోని అంగలకుదురు గ్రామంలో ఈ నెల 14వ తేదీ రాత్రి రికార్డింగ్ డాన్సులు నిర్వహించడం చర్చనీయాంశమైంది. దీనిపై చర్చ జరుగుతుండగానే రామలింగేశ్వరపేటలో డాన్సులు నిర్వహించారు. ఈ రెండు ఒకెత్తయితే మండలంలోని కొలకలూరు గ్రామంలో పట్టపగలు, అదీ పోలీసు అధికారులు సమక్షంలో రికార్డింగ్ డాన్సుల ప్రదర్శన ఏర్పాటు చేయడం గ్రామస్తులనే విస్మయపరిచింది. వాహనానికి డీజే సౌండ్‌బాక్సులు ఏర్పాటు చేసి దానిపై యువతులతో డాన్సులు చేయించారు. కొలకలూరు నుంచి ఖాజీపేట వెళ్లి తిరిగి కొలకలూరు గ్రామంలో అంతర్గత రోడ్లలో ప్రదర్శన కొనసాగింది. గురువారం మధ్యాహ్నం రూరల్ పోలీసు అధికారుల సమక్షంలో ఈ కార్యక్రమం జరగడం విమర్శలకు తావిస్తోంది.

డ్రోన్ వినియోగంతో తగ్గనున్న ఖర్చులు

కొల్లిపర: రైతులు నేటి వ్యవసాయ సాగు పద్ధతిలో ఆధునిక డ్రోన్ సాంకేతికతను ఉపయోగించుకుని తక్కువ సమయం, వ్యయంతో ఎక్కువ శాతం వ్యవసాయం సాగు చేస్తూ అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి కె. పద్మావతి అన్నారు. గురువారం మండల పరిధిలోని తూములూరు గ్రామంలో విత్తన గుళికీకరణతో డ్రోన్ సీడింగ్‌పై క్షేత్రస్థాయి ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రోన్ ద్వారా విత్తనాలు విత్తే విధానాన్ని క్షేత్రస్థాయిలో ప్రదర్శించారు. తూములూరు గ్రామానికి చెందిన దొంతగాని నందివర్ధన్ రైతు క్షేత్రంలో ఈ విధానాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ జిల్లా మేనేజర్ రాజకుమారి, ఏడీఏ విజయ్ బాబు, ఏవో శ్రీనివాస్ రెడ్డి, తెనాలి ఏవో సుధీర్ బాబు, డీఎల్ఎంపీ సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

విత్తనాలు నాటే తీరును పరిశీలిస్తున్న అధికారులు

మున్సిపల్ కార్యాలయంలో సమస్యలు

- మూడు లిఫ్ట్‌లూ పనిచేయక ఉద్యోగులకు నిత్యం అవస్థలు
- పన్నులు చెల్లించడానికి వచ్చేవారికీ తప్పని తిప్పలు

తాత్కాలిక మున్సిపల్ కార్యాలయ భవనం

తెనాలి అర్బన్: తెనాలి పురపాలక సంఘ కార్యాలయం సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది. కార్యాలయంలో ఉన్న మూడు లిఫ్టులు పనిచేయకపోవడంతో పన్నుల చెల్లింపులు తగ్గిపోవడంతో పాటు, వివిధ పనుల నిమిత్తం వచ్చే వారికి నరకం కనిపిస్తోంది. దీంతో అధికారులు, ఉద్యోగులు బతుకు జీవుడా అంటూ గడపాల్సి వస్తోంది. తెనాలి పురపాలక సంఘ పాత భవనం శిథిలావస్థకు చేరడంతో దానిని పడేసి నూతన భవనం నిర్మించేందుకు మంత్రి నాదెండ్ల మనోహర్ చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా పాత భవనం కూల్చివేతకు టెండర్లు పిలిచి, దానిని పాటదారులకు అప్పగించారు. వారు దానిలోని కలప తొలగిస్తున్నారు. దీంతో మున్సిపల్ అధికారులు మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న మార్కెట్ భవనంలోకి తాత్కాలికంగా కార్యాలయాన్ని మార్చారు. మూడో అంతస్తులో కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ చాంబర్‌లతో పాటు ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, అడ్మినిస్ట్రేషన్, ఆడిట్ విభాగాలను ఏర్పాటు చేశారు. మిగిలిన రెవెన్యూ, ఆరోగ్య విభాగాలతో పాటు రికార్డు గదిని నాలుగో అంతస్తులో ఏర్పాటు చేశారు. పురసేవా కేంద్రాన్ని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఏర్పాటు చేయాల్సి ఉంది.

లిఫ్ట్ పాడైతే నరకమే...

మార్కెట్ భవనాన్ని సెల్లార్‌తో పాటు నాలుగు ఫ్లోర్‌లతో గతంలో నిర్మించారు. నిర్మాణ సమయంలో అధికారులు మూడు లిఫ్టులు ఏర్పాటు చేశారు. మొదటి ఫ్లోర్‌ను కూరగాయల దుకాణాలకు , రెండో ఫ్లోర్‌ను వ్యాపారులకు , నాలుగో ఫ్లోర్‌లో కొంత భాగాన్ని జీఎస్టీ కార్యాలయానికి అద్దెకు ఇచ్చారు. మూడో, నాలుగో ఫ్లోర్‌లలో సగ భాగాన్ని మున్సిపల్ కార్యాలయం కింద సుమారు ఏడాదిగా ఉపయోగిస్తున్నారు. దీనిలోని రెండు జాన్సన్ కంపెనీ లిఫ్ట్‌ల్లోని వస్తువులను గతంలో కొందరు చోరీ చేశారు. అప్పటి నుంచి అవి ఉపయోగంలో లేవు. వాటిని బాగు చేయించేందుకు సుమారు రూ.57 లక్షలు ఖర్చు అవుతుందనే అంచనాకు అధికారులు వచ్చారు. వాటి స్థానంలో వేరే లిఫ్టులు ఏర్పాటు చేయడానికి రూ.27 లక్షలతో పూర్తయ్యే అవకాశం ఉన్నట్లు తెలియడంతో ఆ దిశగా అధికారులు అడుగులు వేస్తున్నారు. అది ఎప్పుడు కార్యరూపం దాల్చుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. మిగిలిన మూడో లిఫ్ట్ తరచూ మొరాయిస్తూ వస్తోంది. పది రోజుల క్రితం విద్యుత్ అంతరాయం ఏర్పడి మధ్యలో నిలిచిపోవడంతో దానిలో ఉన్న వారు బలవంతంగా డోర్‌ను ఓపెన్ చేశారు. దీంతో సెన్సార్ ఊడిపోయి పాడైపోయింది.



పాడైన లిఫ్ట్

ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులు

మున్సిపల్ కార్యాలయాన్ని మార్కెట్ భవనంలోకి మార్చిన నాటి నుంచి అటు అధికారులకు, ఇటు ఉద్యోగులకు కష్టాలు మొదలయ్యాయి. పనిచేసే ఒక లిఫ్ట్ తరచూ మొరాయిస్తుండటంతో దీనిలో పనిచేసే సుమారు 200 మంది అధికారులు, ఉద్యోగులు మెట్ల మార్గంలో కార్యాలయానికి వెళ్లాల్సి వస్తోంది. పురసేవా కేంద్రాన్ని (పన్నులు, చలనాలకు చెల్లించే కేంద్రం) మూడో అంతస్తులో ఏర్పాటు చేశారు. గతంలో రోజూ రూ.2 లక్షల ఆదాయం వచ్చేది. నేడు దానిలో సగం కూడా రాని పరిస్థితి ఏర్పడింది. ప్రజలు మెట్లు ఎక్కలేక వెనుతిరిగి వెళ్లిపోతున్నారు. పురసేవా కేంద్రాన్ని సెల్లార్‌లో ఏర్పాటు చేస్తామన్నా అమలు చేయలేదు. పాలకులు, అధికారులు స్పందించి వెంటనే కార్యాలయంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. పాడైన లిఫ్ట్‌ను రెండు రోజుల్లో బాగు చేయిస్తామని మున్సిపల్ ఇంజినీర్ పి. శ్రీకాంత్ తెలిపారు. మిగిలిన రెండు లిఫ్ట్‌ల ఏర్పాటుపై కమిషనర్‌తో చర్చిస్తున్నామని పేర్కొన్నారు.

ఆటోనగర్‌లో స్వల్పఅగ్నిప్రమాదం

తెనాలి రూరల్: ఆటోనగర్‌లో స్వల్ప అగ్ని ప్రమాదం సంభవించింది. ఇటీవలి కాలంలో అక్కడి వార్నిష్ గోడౌన్ అగ్నిప్రమాదానికి ఆహుతైన సంగతి తెలిసిందే. భవనాన్ని కూల్చేందుకు షట్టర్లను గ్యాస్ కట్టర్‌తో కోస్తుండగా నిప్పురవ్వలు పడి అందులో ఉన్న కాగితాలు, కెమికల్‌కు మంటలు అంటుకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది వెళ్లే సరికి అక్కడి వారే మంటలను అదుపు చేశారు. ఆస్తి నష్టం జరగలేదని చెప్పారు.

మద్యం తాగిన వ్యక్తికి పోలీసుల కౌన్సెలింగ్

తెనాలి రూరల్: మద్యం తాగి కలకలం రేపిన వ్యక్తికి పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. పట్టణ రామలింగేశ్వరపేటలో పుట్టా రాఘవయ్య రైస్ మిల్లు సమీపంలో సాయిబాబా గుడి వద్ద విగ్రహానికి ఉన్న సిమెంటు కర్ర విరిగింది. అదే ప్రాంతానికి చెందిన వ్యక్తి విరగ్గొట్టాడని స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మద్యం తాగి ఇలా చేస్తున్నాడని చెప్పడంతో వన్ టౌన్ పోలీసులు వచ్చి అతినికి కౌన్సెలింగ్ ఇచ్చారు.

కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

తెనాలి అర్బన్: డప్పు కళాకారులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొల్లిముంత కృష్ణ, ఆరేటి రామారావులు డిమాండ్ చేశారు. గాంధీనగర్‌లోని సీపీఐ కార్యాలయంలో తెనాలి మండల డప్పు కళాకారుల సమావేశాన్ని గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవారందరికీ ప్రభుత్వం పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలన్నారు. అలాగే సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా రుణాలు కూడా ఇప్పించాలని కోరారు. సమావేశంలో నాయకులు అంజిబాబు, బుల్లా కొండయ్య, బి. రాజేష్, దేవరపల్లి అంజయ్య, దేవరపల్లి బుజ్జిబ్బాయి, తదితరులు పాల్గొన్నారు.

స్పిన్నింగ్ మిల్లు సందర్శన

తెనాలి రూరల్: ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష నిర్వహిస్తున్న వృత్తి విద్య కోర్సుల్లో భాగంగా విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా స్పిన్నింగ్ మిల్లును సందర్శించడానికి గురువారం వెళ్లారు. మండలంలోని అంగలకుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వృత్తి విద్య శిక్షణ పొందుతున్నారు. దీనిలో భాగంగా చేబ్రోలు మండలం నారాకోడూరులోని ఎన్ఆర్‌కే టెక్స్‌టైల్ మిల్లును సందర్శించారు. టెక్స్‌టైల్ రంగానికి సంబంధించిన వివిధ యంత్రాలు, దారం తయారీ గురించి విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ప్రధానోపాధ్యాయురాలు ఎన్. అనూరాధ, వృత్తి విద్యా అధ్యాపకులు ఇ. అమర్నాథ్, టి. వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

వైభవంగా విశ్వకర్మ జయంతి

తెనాలి: పట్టణ కొత్తపేటలో వేంచేసి ఉన్న శ్రీ విశ్వకర్మ దేవస్థానంలో గురువారం వార్షిక విశ్వకర్మ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారిణి వెంకట నాగమల్లేశ్వరి పర్యవేక్షణలో ఉదయం సుప్రభాత సేవ అనంతరం ధ్వజస్తంభం వద్ద విశ్వకర్మ పతాక ఆవిష్కరణ చేశారు. అర్చకులు బ్రహ్మశ్రీ నారాయణస్వామి పర్యవేక్షణలో మరికొందరు పండితులు స్వామివారికి పంచామృత అభిషేకం జరిపి సర్వాభరణాలు, పట్టు వస్త్రాలు, పుష్పమాలికలతో అలంకరించారు. అష్టోత్తర సహస్రనామ పూజ, విశ్వకర్మ స్తోత్ర పాఠాలు పఠించారు. లోకం సుభిక్షంగా ఉండాలని సంకల్పిస్తూ విశ్వకర్మ వార్షిక యజ్ఞ క్రతువుతోపాటు వరుణ యాగం నిర్వహించి పూర్ణాహుతి జరిపారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్త బృందాల వారు భజన కీర్తనలు ఆలపించారు. శ్రీ మాత్రే నమః గ్రూప్ అడ్మిన్ స్వప్న, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు శంకర్, బంగారు కార్తికేయ, గోరంట్ల ప్రభాకర్, తదితరులు సహకారం అందించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

శివ వేషధారణలో సాంస్కృతిక కార్యక్రమాలు

సిద్ధిబుద్ధి వినాయకుడు

తెనాలి టౌన్: స్థానిక షరాఫ్‌బజార్‌లోని గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం గణేష్ నిమజ్జనం అత్యంత వైభవంగా నిర్వహించారు. సిద్ధిబుద్ధి సమేత శ్రీ గణనాథుని రథంపై ఊరేగించి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పట్టణ ప్రజలను అలరించాయి. ముఖ్యంగా శివ వేషధారణ, అఘోరాల నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. మహిళలు ప్రదర్శించిన అమ్మవారి జాతర నృత్య ప్రదర్శనలు ప్రత్యేకంగా నిలిచాయి. మాజీ కౌన్సిలర్ పసుపులేటి త్రిమూర్తి పాల్గొని స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గణపతికి పూజలు

తెనాలి టౌన్: పట్టణ గంగానమ్మపేటలోని సిద్ధి వినాయక ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పంచముఖ గణేష్ ఉత్సవానికి గురువారం ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ హాజరై స్వామివారికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కోగంటి రోహిత్, యోగేష్, తదితరులు ఉన్నారు. పట్టణ బాలాజీరావుపేట మహేంద్ర కాలనీలో హిందూ–ముస్లిం ఐక్యతగా నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాల్లో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొని గణనాథుని దర్శించి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దావుద్, శ్రీను, తదితరులు ఉన్నారు. బోసురోడ్డులోని వాసవీ అమ్మవారి దేవస్థాన ప్రాంగణంలో నిర్వహిస్తున్న ద్వితీయ శ్రీ వాసవీ వరసిద్ధి వినాయక చవితి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం నిర్వహించిన లడ్డూ వేలంపాటలో పద్మనాభుని బాలేష్ రూ.3 లక్షలకు పెద్ద లడ్డూతో పాటు వెండి పళ్లెం కూడా దక్కించుకున్నారు. కార్యక్రమంలో భాస్కరుని శ్రీనివాసరావు, నంబూరి నరేంద్ర, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బోసురోడ్డులో రూ.3 లక్షలకు లడ్డూ దక్కించుకున్న బాలేష్

నేడు తిరుమలలో నృత్య ప్రదర్శన

తెనాలి: తిరుమలలోని శ్రీ వేంకటేశ్వరస్వామి వారి సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా 'నాదనీరాజనం' వేదికపై తెనాలికి చెందిన జాతీయ నర్తకి, నృత్య గురువు డాక్టర్ చల్లా బాల త్రిపుర సుందరి తన బృందంతో శుక్రవారం నర్తించనున్నారు. ఈ మేరకు ధర్మ ప్రచార పరిషత్, తిరుపతి నుంచి ఆహ్వానం అందుకున్నారు. శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. ఎం.ఏ. (కూచిపూడి), ఎం.ఎస్. (కంప్యూటర్స్) చేసిన బాలా త్రిపుర సుందరి తన 4వ ఏట నుంచి కూచిపూడి, భారతనాట్యం నేర్చుకున్నారు. 7 ఏళ్ల వయస్సు నుంచి నృత్య ప్రదర్శనలు ఇస్తున్నారు. పలు ప్రాంతాల్లో 600లకు పైగా నృత్య ప్రదర్శనలు చేశారు. కేంద్ర ప్రభుత్వ దక్షిణ జోన్ సాంస్కృతిక సంస్థ నుంచి 'యువ ప్రతిభా కళాకారిణి', ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుంచి 'ప్రతిభా పురస్కార్' అవార్డులను, దూరదర్శన్‌లో గ్రేడ్–1 ఆర్టిస్టుగానూ, పలు కళా సంస్థల నుంచి అనేక అవార్డులను స్వీకరించారు. తెనాలిలో దొడ్డపనేని ఇందిర మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్‌గా విద్యార్థినులకు నృత్య శిక్షణ ఇస్తున్నారు.

ఇండియన్ బ్యాంక్ Indian Bank | ఇలహాబాద్ ALLAHABAD

తెనాలి బ్రాంచి
బలిజేపల్లివారి వీధి, మారీస్‌పేట, తెనాలి - 522202. గుంటూరు జిల్లా.
ఫోన్: 9912223806. ఇ-మెయిల్: tenali@indianbank.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
"APPENDIX - IV-A" [See proviso to rule 6(2) / 8(6)]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)/6(2) తో చదువుకునే నిబంధన క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)ల చేత సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, తెనాలి బ్రాంచికి తనఖా/ఛార్జ్‌గా వుంచిన దిగువ పేర్కొన్న స్థిరాస్తులను, బకాయిసొమ్ము ది.16-09-2026 తేదీ నాటికి రూ.1,31,31,833/- (అక్షరాల ఒక్క కోటి ముప్పై ఒక్క లక్షల ముప్పై ఒక్క వేల ఎనిమిది వందల ముప్పై మూడు రూపాయలు మాత్రమే) మరియు ది.16-09-2026 నుండి తదుపరి జమకాదు వడ్డీ, కాస్ట్స్, ఇతర ఛార్జీలు, ఖర్చులు మొ॥ వసూలు నిమిత్తం ఇండియన్ బ్యాంక్, తెనాలి బ్రాంచి యొక్క అధీకృత అధికారి దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. మరియు సదరు ఆస్తిని ది.07-10-2026 తేదీన "ఎక్కడ ఉన్నది అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అది" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" పద్ధతిపై సెక్యూర్డ్ క్రెడిటార్‌చే విక్రయించబడునని 1) మెస్సర్స్ రవీంద్ర ఇంజనీరింగ్ మరియు సొల్వెంట్స్(ఋణగ్రహీత), యజమాని: సంకా రవీంద్ర ప్రసాద్, డి.నెం.14-5-5, శ్రీ మహాలక్ష్మి నిలయం, గోవిందరాజులవారి వీధి, తెనాలి, గుంటూరు-522202, ఆంధ్రప్రదేశ్, 2) శ్రీ సంకా రవీంద్ర ప్రసాద్ (సంస్థ యొక్క యజమాని), తండ్రి: ఆంజనేయులు, డి.నెం.14-5-5, మారీస్‌పేట, గోవిందరాజులవారి వీధి, తెనాలి, గుంటూరు-522202, ఆంధ్రప్రదేశ్, 3) శ్రీమతి సంకా హిమబిందు (హామీదారులు), భర్త: శ్రీ సంకా శ్రీనివాస్, డి.నెం.14-5-5, మారీస్‌పేట, గోవిందరాజులవారి వీధి, తెనాలి, గుంటూరు-522202, ఆంధ్రప్రదేశ్, 4) శ్రీమతి సంకా బిందు మాధవి (హామీదారులు), భర్త: శ్రీ సంకా రవీంద్ర ప్రసాద్, డి.నెం.14-5-5, మారీస్‌పేట, గోవిందరాజులవారి వీధి, తెనాలి, గుంటూరు-522202, ఆంధ్రప్రదేశ్ మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. ఇ- వేలం విధానం ద్వారా విక్రయించడానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరములు దిగువ పేర్కొనబడినవి.

స్థిరాస్తుల వివరములు

ఆస్తి నెం.1 : ఐటమ్ నెం.1 : (దస్తావేజు నెం.4282/2001 ప్రకారం) గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, తెనాలి సబ్ డిస్ట్రిక్ట్, తెనాలి టౌన్, 2వ వార్డు,12వ బ్లాక్, టి.యస్.నెం.333 నందు ఎ.0.26 సెంట్లు, టి.యస్.నెం.334 నందు ఎ.0.11 సెంట్ల విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు:** బలిజేపల్లివారి వీధి అను పేరుగల మునిసిపల్ బజారు 14-3 అ॥, **దక్షిణం:** షేక్ మీరావలి యొక్క ఆస్తి 96-00 అ॥, **పడమర:** రైల్వే యొక్క ఆస్తి 10-00 అ॥, **ఉత్తరం:** దేవతి హిమబిందు ఆస్తి యొక్క హద్దు (2వ ఐటమ్) 98-06 అ॥.
ఐటమ్ నెం.2 : (దస్తావేజు నెం.4283/2001 ప్రకారం) గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, తెనాలి సబ్ డిస్ట్రిక్ట్, తెనాలి టౌన్, 2వ వార్డు,12వ బ్లాక్, టి.యస్.నెం.333 నందు ఎ.0.26 సెంట్లు, టి.యస్.నెం.334 నందు ఎ.0.11 సెంట్ల విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు:** బలిజేపల్లివారి వీధి అను పేరుగల మునిసిపల్ బజారు 14-9 అ॥, **దక్షిణం:** 1వ ఐటమ్ 98-06 అ॥, **పడమర:** రైల్వే యొక్క ఆస్తి 10-00 అ॥, **ఉత్తరం:** నల్లా రామారావు యొక్క ఆస్తి 101-00 అ॥. **సమీప డోరు నెం.14-4-87 నందు ఈ నాలుగు హద్దుల మధ్యగల 137.00 చ॥గ॥లు లేదా 115.00 చ॥మీ॥ల విస్తీర్ణముగల ఖాళీస్థలము అన్ని అనుభుక్తపు హక్కులతో సహా.**

ఆస్తిపై ఎన్‌కంబరెన్స్	బ్యాంక్‌కు తెలిసినసంత వరకు ఏమి లేవు
రిజర్వు ధర	రూ.1,22,69,000/-
ధరావత్తు సొమ్ము	రూ.12,26,900/-
బిడ్ పెంపుదల మొత్తం	రూ.10,000/-
ఇ-వేలం మొక్క తేదీ మరియు సమయం	తేది: 07-10-2026 ఉ॥10.00 గం॥ల నుండి సా॥04.00 గం॥ల వరకు
ఆస్తి ఐడి నెం.	IDIB6695987397A

బిడర్లు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (https://baanknet.com) ను సందర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్ హెల్ప్‌డెస్క్ నెంబర్ 8291220220కు మరియు సర్వీస్ ప్రొవైడర్ హెల్ప్‌డెస్క్‌లో లభించే ఇతర హెల్ప్‌లైన్ నెంబర్లకు కాల్ చేయండి PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్‌తో రిజిస్ట్రేషన్ స్థితి కోసం దయచేసి support.baanknet@psballiance.com ను మరియు ఇయండి స్థితి కోసం support.baanknet@psballiance.com ను సంప్రదించండి.
ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఛాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://baanknet.com ను సంప్రదించండి. ఈ పోర్టల్‌కు సంబంధించిన స్పష్టీకరణల కోసం, దయచేసి హెల్ప్‌లైన్ నెంబర్: 8291220220 ను సంప్రదించండి. https://baanknet.com వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం పైన పేర్కొన్న ఆస్తి ఐడి ఉపయోగించి బిడ్డర్లు శోధించవలసినదిగా సలహా ఇవ్వడమైనది.
గమనిక: ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంప్ డ్యూటీ, బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరాలు మరియు చటబద్ధమైన/ చటబద్ధం కాని బకాయిలు, పన్నులు, రేట్లు, ఎసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరాలు కొనుగోలుదారే భరించవలెను.
స్థలం: తెనాలి, | సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, తెనాలి బ్రాంచి, గుంటూరు జిల్లా.
తేది: 17-09-2026

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
90102 23706 (తెనాలి, వేమూరు, రేపల్లె)
99122 25447 (తెనాలి)
Office mail : sakshigntadvt@gmail.com